TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 157 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, మే 08, 2024 | పేజీలు : 05 | వెల రూ. 5.00/-

## పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం

- అక్రమాలను కక్కించి సొమము ప్రజలకు పంచుతాం
- అన్ని పనుల్లోనూ కమీషన్లు కొట్టేసిన ఘనుడు ఆయన
- తనతో ఆటు 400మందిపై అక్రమ కేసుల బనాయింపు
- వీటన్నింటికీ పెద్దిరెడ్డి మూల్యం చెల్లించుకోవాల్సిందే
- పుంగనూరు ప్రజాగళంలో చంద్రబాబు ఘాటు విమర్శలు

2



## మూడో దశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

### అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ

### ఓటు మక్కు వినియోగించుకున్న అమిత్ షా

### భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ

సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు.

- న్యూఢిల్లీ, పీపుల్స్ మోటివేషన్

6



## విజయవాడలో కానరాని పచ్చదనం

- చెట్లు లేక మండుతున్న వాతావరణం
- ఉపశమనం పొందలేక అగచాట్లు

7



## మండుటెండలకు కూరగాయల ధరలు పైపైకి

- అమాంతంగా పెరిగిన టమాటా తదితర ధరలు
- భూగర్భ జలాలు అడుగంటడంతో తగ్గిన దిగుబడులు

7





5

## అవినాశ్ అమాయకుండంటే నమ్మాలా

- హత్య చేసిన రక్తం చేతులే చెబుతున్నాయి
- కమలాపురం ప్రచారంలో షర్మిల వ్యాఖ్య
- మేనమామ తీరుపైనా షర్మిల విమర్శలు
- పదేళ్లుగగా ప్రజలను మోసం చేశారని ఆగ్రహం

## కేజ్రీవాల్ బెయిల్‌పై వాడీవేడీ వాదనలు



- కేజ్రీని ప్రజలు ఎన్నికున్న సిఎం అన్న సుప్రీం
- ఎప్పుడూ నేరాలు చేసే వ్యక్తి కాదని వెల్లడి
- బెయిల్ ఇస్తే సిఎంగా బాధ్యతలు నిర్వహించరాదని సూచన
- బెయిల్ ఇవ్వరాదంటూ ఇడి వాదన

7

## తెలంగాణలో కాస్త ఉపశమనం

- అక్కడక్కడా చిరుజల్లులు
- నగరంలో పలుచోట్ల స్వల్ప వర్షం
- కొన్నిచోట్ల చల్లబడ్డ వాతావరణం

మండుతున్న ఎండల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాస్త ఉపశమనం కలిగింది. ఉరుములతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్‌లోనూ కొన్నిచోట్ల చిరుజల్లులు కురవడంతో తెల్లవారుతుండగానే ప్రజలు హమ్మయ్యా అంటూ ఉపశమనం పొందారు. తెలంగాణ వ్యాప్తంగా ఐదురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీనివల్ల ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.మంగళ, బుధవారాల్లో దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఇప్పటికే కురుస్తున్న వర్షాలతో ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత కొనసాగగా.. దక్షిణ తెలంగాణ మాత్రం కాస్తంత చల్లబడింది.

- హైదరాబాద్, పీపుల్స్ మోటివేషన్

7



## పోలింగ్‌కు మండు టెండల భయం

- రెండు దఫాల్లోనూ తగ్గిన ఓటింగ్ శాతం
- మూడో దశలోనూ మందకొడిగా పోలింగ్

మొదటి రెండు దశలలో ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటికన్నా దాదాపు 5శాతం తక్కువగా ఉండటం కలవరం కలిగిస్తోంది. ఓటర్లలో, ముఖ్యంగా అధికార పార్టీకి మద్దతుదారులతో నెలకొన్న నిర్లిప్తతే అందుకు కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఎండలు కూడా మండిపోవడంతో ప్రజలు ఇళ్లు వదిలి రావడం లేదు. మూడో విడత మంగళవారం ప్రారంబం అయ్యింది. ఉదయం నుంచే మందకొడిగానే సాగుతోంది. దీనిని బట్టి ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుతోంది. ఇంతటి ఎండల్లో ఎన్నికలు నిర్వహించే బదులు మరో ప్రత్యామ్నాయ తేదీలను ఇసి సూచించి ఉంటే బాగుండేది. ఎండల కారణంగా ప్రచారంలో నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు. - న్యూఢిల్లీ, పీపుల్స్ మోటివేషన్

2



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పోలింగ్‌కు మండుటెండల భయం

- రెండు దఫాల్లోనూ తగ్గిన ఓటింగ్ శాతం
- మూడో దశలోనూ మందకొడిగా పోలింగ్

**న్యూఢిల్లీ, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

మొదటి రెండు దశలలో ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటికన్నా దాదాపు 5శాతం తక్కువగా ఉండటం కలవరం కలిగిస్తోంది. ఓటర్లలో, ముఖ్యంగా అధికార పార్టీకి మద్దతుదారులతో నెలకొన్న నిర్లిప్తతే అందుకు కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఎండలు కూడా మండిపోవడంతో ప్రజలు ఇళ్లు వదిలి రావడం లేదు. మూడో విడత మంగళవారం ప్రారంబం అయ్యింది. ఉదయం నుంచే మందకొడిగానే సాగుతోంది. దీనిని బట్టి ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలు÷-తోంది. ఇంతటి ఎండల్లో ఎన్నికలు నిర్వహించే బదులు మరో ప్రత్యామ్నాయ తేదీలను ఇసి సూచించి ఉంటే బాగుండేది. ఎండల కారణంగా ప్రచారంలో నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు. అయితే, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నవారు ఎట్లాగూ గెలిచే అవకాశం లేదని ఓటర్లు పోలింగ్‌కు రావడం లేదని, బిజెపి మద్దతు దారులు మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారని అమిత్ షా చెప్పారు. అదే నిజమైతే ప్రధాని, ఇతర నాయకులు కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శల దాడులకు దిగే అవకాశం వచ్చేడిది కాదు. మూడో దశ పోలింగ్‌కు ముందు బిజెపి అభ్యర్థులకు ప్రధాని మోడీ రాసిన బహిరంగ లేఖలో కాంగ్రెస్ తిరోగమన రాజకీయాలను ఎండగట్టాలని పిలుపిచ్చారు. తమ వైఫల్యాలు కాంగ్రెస్‌కు ఎక్కడ ప్రాణం పోస్తాయో అని ప్రధాని మోడీ ఆందోళన చెందుతున్నట్లుగా ఉంది. అలాగే ఇదే విషయంలో కాంగరెస్ కూడా ధీమాగా ఉంది. మోడీ అపసవ్య విధానాలు తమను గెలిపిస్తాయని భావిస్తున్నారు. మరో పక్క, 75 ఏళ్లలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పక్షాలు ఖర్చు చేస్తున్నాయి. మితిమీరిన ఎన్నికల వ్యయం మన ప్రజాస్వామ్యం ఉనికి సవాల్‌గా మార్చే విధంగా కనిపిస్తున్నది. 2019 ఎన్నికలలో రూ. 60,000 కోట్లు ఖర్చు చేస్తే, ఈ పర్యాయం అందుకు రెట్టింపుకన్నా ఎక్కువగా రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ పేర్కొంది. 35 ఏళ్లుగా ఎన్నికల వ్యయాన్ని మదింపు చేస్తున్న ఆయన ఈమొత్తాన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, అభ్యర్థులు, ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌తో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగి ఉంటుందని తెలిపారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం కోసం ప్రచారం కోసం చేస్తున్న వ్యయంలో అందరికన్నా చాలా అత్యధికంగా చేయడం కనిపిస్తున్నది. అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఇటీవల జరిపిన పరిశీలన భారత దేశంలో రాజకీయ నిధులలో 'గణనీయమైన పారదర్శకత లోపాన్ని' వెల్లడిస్తుంది. 2004-05 నుండి 2022 -23 వరకు, దేశంలోని ఆరు ప్రధాన రాజకీయ పార్టీలకు సుమారు 60 శాతం విరాళాలు, మొత్తం రూ. 19,083 కోట్లు, ఎలక్టోరల్ బాండ్ల నిధులతో సహా తెలియని మూలాల నుండి వచ్చినట్లు వెల్లడైంది. అంటే మన ఎన్నికల వ్యవస్థపై పెరుగుతున్న నల్లధనం, ఆర్థిక నేరస్థుల ప్రభావం ఆందోళన కలిగిస్తున్నది. గతంలో ఏనాడూ లేని విధంగా ఈ ఎన్నికలలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక విధంగా 'అక్రమ సంపాదనాపరులు'ను నిలబెట్టేందుకు పోటీపడ్డాయి.ఇదే సమయంలో బిజెపి 400 స్థానాలు గెలవాలని ఎందుకు కోరుకొంటున్నదనే ప్రశ్న ఆ పార్టీని ఆత్మరక్షణలో పడవేస్తుంది. పలువురు బిజెపి మంత్రులు, ఎంపిలు తమకు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ప్రకటనలు చేస్తే బిజెపి కేంద్ర నాయకులు ఎవ్వరూ ఖండించలేదు. కానీ ఇప్పుడు 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్పు పేరుతో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను రద్దు చేస్తారని ప్రతిపక్షాలు ప్రచారం ప్రారంభిస్తే బిజెపి కంగారు పడుతున్నది. స్వయంగా ఆర్‌ఎస్‌ఎస్ అధినేత డా. మోహన్ భగవత్ రంగంలోకి దిగి తామెప్పుడూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టం చేయాల్సి వచ్చింది. పరోక్షంగా రాజ్యాంగం మార్పు అంశం ప్రతిపక్షాలకు బలమైన ఆయుధం సమకూర్చినట్లు అయింది. వాస్తవాలు ఏవైనా ఎన్నికల సమయంలో విధానాల గురించిన చర్చలు జరగడం లేదు. ఎన్నికల ప్రణాళికలు గాలిలో కలిసిపోతున్నాయి. దేశప్రజలు నేడు ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతాంగ సంక్షోభం, పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు వంటి సమస్యలగురించి కనీసం ప్రస్తావించే సాహసం పదేళ్ళపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేయలేకపోతున్నది.

పరస్పరం ప్రజలలో ఉద్రిక్తలు రెచ్చగొట్టే ప్రయత్నాల ద్వారా పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి వందకు పైగా సీట్లలో పార్టీ పట్ల అంకిత భావం కలిగిన నేతలను తొలగించి, అనుమానాస్పద మార్గాల ద్వారా సంపన్నులైన వారిని అభ్యర్థులుగా నిలబెట్టింది. మోడీ మంత్రివర్గంలో అందరి కన్నా నిజాయితీపరులుగా పేరున్న జనరల్ వికె సింగ్, అశ్విని చౌబే వంటి వారికి ఈసారి సీట్లు ఇవ్వకుండా, వారి స్థానంలో వ్యాపారులకు సీట్లు ఇవ్వడం వారిద్దరూ అవినీతి మార్గాల ద్వారా డబ్బు సంపాదించకపోవడమే కారణం. బిజెపి అభ్యర్థులలో నాల్గవ వంతు మంది ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత పార్టీలోకి వచ్చి చేరినవారే కావడం గమనించవచ్చు. వారిలో అత్యధికులు ఆర్థికపరమైన ఆరోపణలను అంతకు ముందు వరకు బిజెపి నేతల నుండి ఎదుర్కొంటున్నవారే. అందుకనే బిజెపికి 'వాషింగ్ మెషిన్' అనే పేరును ప్రతిపక్షాలు ఇచ్చాయి.

## ప్రియాంకను పక్కన పెట్టడంలో ఆంతర్యం?

కాంగ్రెస్ చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తోంది. రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఫోకస్ చేసే క్రమంలో ప్రియాంకను దూరం పెడుతున్నారు. ఈ దఫా కాంగ్రెస్ కూటమి గెలుస్తుందన్న పూర్తి విశ్వాసంతో ఇండియా కూటమి నేతలు ఉన్నారు. అందుకే సోనియా కూడా రాహుల్‌ను ప్రధానిగా చూడాలని ముచ్చట పడుతున్నారు. ఈ క్రమంలో ప్రియాంకను రాహుల్‌కు పోటీగా రాకుండా ముందే తప్పించారు. పోటీ చేయకుండా పక్కన పెట్టారు. ఇదంతా సోనియా కనుసన్నల్లోనే జరుగుతోంది. కొడుకును మాత్రమే ప్రధానిగా చేయాలనుకుంటున్న సోనియా...ప్రియాంకకు ఉన్న ఛరిష్మాను గుర్తించడం లేదు. ప్రియాంక అచ్చ ఇందిరాలా ఉండడం..ఆమె మాట్లాడినట్లే మాట్లాడడం,. హావభావాలు కూడా అలాగే ఉంటున్నాయి. ఈ క్రమంలో ఇందిరపై ప్రజల్లో ఇంకా చెరగని ముద్ర ఉంది. దీనిని అందిపుచ్చుకోవాలనే ఆశ కాంగ్రెస్‌లో కనిపించడం లేదు. కేవలం రాహుల్‌ను ప్రమోట్ చేయడం పనిగా ఎఐసిసి పనిచేస్తోంది. అందుకే ప్రియాంకను ఎన్నికల పోరునుంచి దూర పెట్టారని తెలుస్తోంది. రాహుల్ వయనాడ్ నుంచి పోటీ చేస్తున్నా.. మళ్లీ రాయబరేలిలో నామినేషన్ వేయించారు. నిజానికి ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారన్న ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా ఆమెను పక్కకు తప్పించారు. వయస్సు, అనారోగ్యం రీత్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరం గా ఉండాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నిర్ణయించుకున్నారు. రెండు నెలల క్రితం రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఎన్నిక కావడం ద్వారా రాయ్‌బరేలీ నుండి పోటీ చేయబోవడం లేదనే సంకేతం ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత అమేథీ వైపు చూడని రాహుల్ గాంధీ అప్పుడు గెలుపొందిన కేరళలోని వాయనాడ్ పైననే దృష్టి కేంద్రీకరిస్తూ ఉండడంతో గాంధీ కుటుంబానికి దశాబ్దాలుగా కంచుకోటలుగా పేరొందిన ఈ రెండు నియోజకవర్గాలను వదిలి వేస్తున్నారా? అనే అభిప్రాయం కలిగింది. మధ్యలో ప్రియాంక గాంధీ తల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని ప్రచారాం సాగినా స్పష్టత లేకుండా పోయింది. ఇదంతా కూడా కావాలని చేస్తున్నట్లుగానే భావించాలి. రాజకీయంగా రాహుల్‌కు అడ్డం కాకూడదనే ఎత్తులు వేస్తున్నారు. అందుకే ప్రియాంకకు ప్రాధాన్యం తగ్గిస్తూ వస్తున్నారు. ఆమెను కేవలం కొన్ని ప్రాంతాలకే ప్రచారానికి పరిమితం చేస్తున్నారు. ఇకపతే కాంగ్రెస్ నేతలంతా రాహుల్ కాబోయే ప్రధాని అని ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో మాత్రం ప్రియాంకపై ఉన్న నమ్మకం రాహుల్‌పై ఉండడం లేదు. ఆయనను ముందుకు పెట్టి ఎన్నికలకు వెళితే గెలవమనే బలమైన విశ్వాసంతో ఉన్నారు. ఇకపోతే రాహుల్ అమేథీ నుంచి కాకుండా రాయబరేలి నుంచి రెండో నామినేషన్ వేశారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు అమేథీ నుండి పోటీ చేసేందుకు భయపడ్డారా? అనే ప్రశ్న తలెత్తుతుంది. 2014లో ఓటమి చెందినా నియోజకవర్గాన్ని వదలకుండా అంటిపెట్టుకొని ఉండటం ద్వారా కొంత సానుభూతి పొందడంతో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ 2019లో రాహుల్ గాంధీపై గెలుపొందగలిగారు. అదే విధంగా రాహుల్ సైతం ఓటమి అనంతరం నియోజకవర్గాన్ని వదలకుండా ఉండివుంటే ఇప్పుడు పరిస్థితి మరో విధంగా ఉండేది. దేశంలోనే అత్యధికంగా 80 లోక్‌సభ సీట్లు గల ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయంగా పట్టు ఏర్పర్చుకోకుండా జాతీయ రాజకీయాలను శాసింపలేమని భావించే ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి నుండి లోక్‌సభకు ఎన్నికవుతున్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో బిజెపిని ఎదిరించగలిగే సామర్థ్యం గల ఏకైక పార్టీగా పేరొందిన కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్‌ను వదిలి వేయడంతోనే ఇప్పుడు రాజకీయంగా ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకనే కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు ఉత్తరప్రదేశ్ లో పోటీ చేయకుండా వదిలివేయవద్దని చెప్పడంతోనే రాహుల్ చివరకు పోటీకి ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది. అయితే అమేథీలోనే పోటీ చేసి గెలుపొందాలని మల్లికార్జున్ ఖర్గే వంటి సీనియర్ నేతలు సూచించినట్లు సమాచారం. రాహుల్ గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పినా పోటీకి వెనుకాడడం ఓ విధంగా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడవేసింది. అందులకే అమేథీలో ఓడిపోయి వయనాడ్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు అక్కడ కూడా ఓడిపోతాడనే భయంతోనే రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవా చేయగలిగారు. వాస్తవానికి రాయ్‌బరేలీలో బిజెపికి బలమైన అభ్యర్థి లేరు. ఉమా భారతి నుండి అనేక మంది పేర్లతో సర్వేలు జరిపించినా ఎవ్వరికీ గెలిచే అవకాశాలు లేవని వెల్లడైంది. వరుణ్ గాంధీ అయితే గెలిచే అవకాశాలు ఉన్నాయని సర్వేలు వెల్లడించడంతో ఆయనను పోటీ చేయించాలని జెపి నడ్డా, అమిత్ షా వంటివారు ఎంతగా ప్రయత్నించినా సాధ్యం కాలేదు. కాంగ్రెస్ పార్టీలోని పెద్దలతో పాటు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా గాంధీ కుటుంబం నుండి ఎవ్వరో ఒకరు పోటీచేయాలని పట్టుబట్టడంతో పోటీ చేస్తున్నారు. అయితే ఇప్పుడు రెండు చోట్ల నుండి గెలుపొందితే ఏ సీటుకు రాజీనామా చేస్తారనే ప్రశ్న తలెత్తుతున్నది. నిజానికి ప్రియాంకను పోటీ చేయిస్తే...యూపిలో కూడా పరస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతాయని అంతా ఆశించారు. కానీ మొత్తంగానే ఆమెను పోటీకి దూరం పెట్టారు. ఇదంతా కుటుంబ వ్యవహారంగా సాగిన డ్రామాగా ప్రచారం సాగుతోంది. పార్టీలో రాహుల్ గాంధీ సమర్థ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక అంశాలలో ఆయన అస్థిర ధోరణిని వెల్లడి చేస్తున్నది. అయితే ఈ దఫా ఎన్నికల్లో మోడీ వ్యతిరేకత కారణంగా బిజెపి ఓడిపోతుందని, కాంగ్రెస్ కూటమి గెలుస్తుంది. బలంగా నమ్ముతున్నారు. అందుకే రాహుల్‌నే ముందుకు పెట్టి కథ నడిపించేలా సోనియా చక్రం తిప్పారు. కొడుకు ప్రధాని అయితే చూడాలని సోనియా ఉ÷-వవీళ్లూరుతున్నారు. అదే ప్రియాంక అయితే ఆమెకు పెద్దగా నాందం ఉండకపోవచ్చు. అందుకే కొడుకు భవిష్యత్ కోసం సోనియా ఆరటపడుతున్నారు. అందుకే ప్రియాంకను పక్కన పెట్టారిన అనుకోవాలి.

## విజన్ ఉంటే చెప్పండి...డివిజన్ తేకండి

**హైదరాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

ఈ దేశం కోసం ఏదైనా విజన్ ఉంటే చెప్పండి.. కానీ దయచేసి సమాజంలో డివిజన్ మాత్రం సృష్టించకండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో యావత్ తెలంగాణ ప్రజల పక్షాన ట్విట్టర్ వేదికగా కొన్ని ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ప్రధానిగా తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దయచేసి పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకుండా, దశాబ్దాకాలంలో ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంపై ప్రజల సాక్షిగా ప్రమాణం చేసి.. అదే రాజ్యాంగాన్ని అందరి కళ్లముందే కాలరాయకండి అని సూచించారు. రెచ్చగొట్టే రాజకీయాలకు.. ఇక్కడ ఓట్లు పడవు.. ఎందుకంటే.. ఇది తెలంగాణ గడ్డ.. ప్రజా చైతన్యానికి అడ్డా అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం

- అక్రమాలను కక్కించి సొమము ప్రజలకు పంచుతాం
- అన్ని పనుల్లోనూ కమీషన్లు కొట్టేసిన ఘనుడు ఆయన
- తనతో ఆటు 400మందిపై అక్రమ కేసుల బనాయింపు
- వీటన్నింటికీ పెద్దిరెడ్డి మూల్యం చెల్లించుకోవాల్సిందే
- పుంగనూరు ప్రజాగళంలో చంద్రబాబు ఘాటు విమర్శలు

**చిత్తూరు, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలను ప్రజలకు వివరించారు. పుంగనూరు ప్రజలకు ఇవాళే స్వాతంత్య్రం వచ్చిందని వ్యాఖ్యానించారు. నల్లారి కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. కిరణ్‌కుమార్‌రెడ్డికి, పాపాల పెద్దిరెడ్డికి అసలు పోలిక ఉందా? అతన్ని రాజకీయంగా భూ స్థాపితం చేసే వ్యక్తి చల్లా బాబు. కిరణ్ కుమార్‌రెడ్డి ఎంపీ అయితే.. పెద్దిరెడ్డికి నిద్ర పట్టదు. అతని ఆధిపత్యానికి కిరణ్ కుమార్‌రెడ్డి చెక్ పెడతారు. మామిడి కాయల కొనుగోలులో కూడా కమీషన్లు కొట్టేశారు. ఇసుక, మద్యం వ్యాపారం మొత్తం పెద్దిరెడ్డి కుటుంబానిదే. ఆ కుటుంబమంతా అవినీతి చేసి రూ.30వేల కోట్లు కొట్టేశారు. అక్రమ కేసులు పెట్టించి ప్రజలను వేధించారు. అంగళ్లులో తెలుగుదేశం కార్యకర్తలపై దాడి చేసి.. నాతో పాటు 400 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. మా కార్యకర్తలు ఎంత బాధపడ్డారో దానికి తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బాదుడే బాదుడు. మద్యం ధరలు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. చివరికి చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి నాటకం ఆడుతున్నారు. మద్యపాన నిషేధం అన్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మే పరిస్థితి వచ్చింది. పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత? అవినీతి సొమ్మును కక్కించి జూన్ 4 తర్వాత పేదలకు పంచుతాం చంద్రబాబు ప్రకటించారు. జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలతో ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారని అన్నారు. చిత్తూరు జిల్లా నుంచి తాను, కిరణ్ కుమార్ రెడ్డి సమైక్యాంధ్రకు సీఎంగా పనిచేశామని గుర్తుచేశారు. మాతో నీకు పోలిక ఏంటి పాపాల పెద్దిరెడ్డి. పొగరబోతు, ఆంబోతుగా పెద్దిరెడ్డి తయారయ్యాడు. ఆయన రాజకీయ అహంకారానికి గండి పెట్టడానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చాడు. నీకిక నిద్ర పట్టదు. నీ శివశక్తి డెయిరీకి తప్ప వేరే డెయిరీలకు పాలు ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నావ్. అక్రమ ఇసుక, మద్యం కాంట్రాక్టులు అన్ని నీ కుటుంబానివే. రూ. 32 వేల కోట్ల అవినీతి చేశాడు. నీ ఊరికి పోయినందకు బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టావ్. చల్లాబాబుపై ఎన్నో కేసులు పెట్టావ్....కానీ మా వాళ్లు భయపడలేదు. నా నుంచి తప్పించుకోగలవా.... నిన్ను వదిలిపెట్టాను. నువ్వు చేసిన అరాచకాలు.. నా నరనరాల్లో ఉన్నాయి. జగన్ ఒక సైకో... ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాకా... గుద్దులే గుద్దులే, బాదుడే బాదుడే' అని చంద్రబాబు సెటైర్లు గుప్పించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరలు 200 శాతం పెంచేశారని మండిపడ్డారు. మద్యం అమ్మకాల్లో జగన్, పెద్దిరెడ్డి వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఎవరికి చెప్తావ్ నీ డ్రామాలు జగ్గుబాయ్....నార్త్ కొరియాలో కిమ్‌లాగా...మన ఏపీలో జిమ్‌లాగా జగన్ ఉన్నారు' అని చంద్రబాబు సెటైర్లు గుప్పించారు. ఏపీలో ఎవరు ఆనందంగా ఉండకూడదని.. మొత్తం డబ్బు తన దగ్గరే ఉండాలనేది జగన్ దుర్బుద్ధి అని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులను జగన్, పెద్దిరెడ్డి దగ్గర జూన్ 4 తర్వాత కక్కిస్తానని చంద్రబాబు హెచ్చరించారు. మాజీ సీఎం, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..పుంగనూరులో పెద్దిరెడ్డిని ఇంటికి పంపాల్సిందేనని పిలుపునిచ్చారు. డీసీసీ పదవి కోసం నా కాళ్లు పట్టుకున్న వ్యక్తి పెద్దిరెడ్డి. చంద్రబాబు రోడ్లు మంజూరు చేస్తే.. పెద్దిరెడ్డి కమీషన్లు తీసుకున్నారు. ప్రజల నుంచి కూడా కమీషన్లు తీసుకునే వ్యక్తికి ఓటు వేస్తారా? మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎయిడ్స్ కంటే ప్రమాదకరం. ఆయన ఇచ్చిన డబ్బులు తీసుకొని మోసపోవద్దు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయి.

## మార్మోగుతున్న హైదరాబాద్ పేరు

- బిజెపికి ప్రతిష్టాత్మక సీటుగా నగరం
- మాధవీలత ప్రచారంతో ఓవైసీకి ముచ్చెమటలు

**హైదరాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

ఎవరీ మాధవీలత..అన్న దగ్గర నుంచి ఇప్పుడు జాతీయస్థాయిలో ఆమె పేరు మార్మోగుతోంది. నెటిజన్లు ఆమె గురించి తెగ సర్చ్ చేస్తున్నారు. అన్నింటికీ మించి గతంలో ఎప్పుడూ లేనంతగా హైదరాబాద్ ఎఐఎం అబ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ చెమటోడుస్తున్నాడు. మొత్తంగా ఇప్పుడామె అసద్ ప్రత్యర్థి అని అర్థం అయివుంటుంది. మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల వేళ హైదరాబాద్ నుంచి బిజెపి నిలబెట్టిన మాధవీలత దేశం దృష్టిని ఆకర్శించారు. ఇక హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై బీజేపీ దృష్టి సారించింది. ఏ ఎన్నికల్లోనూ పెద్దగా పట్టించుకోని పార్టీ ఈసారి మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అగ్రనేతలు, కేంద్ర మంత్రులు కూడా ఇక్కడ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి వస్తున్నారు. మజ్లిస్‌కు కంచుకోటగా నిలిచిన హైదరాబాద్ సెగ్మెంట్‌లో పాగా వేయాలనే లక్ష్యంతో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందుకు అనుగుణంగా కొంత కాలంగా ఇక్కడ సేవా, ఆధ్యాత్మికంగా, ధార్మిక కార్యక్రమాలను చేపడుతున్న విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్, లతమా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత కొంపెల్లకు టికెట్ కేటాయించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో బిజెపి గెలుస్తుందన్న ఒక టాక్ మాత్రం వచ్చింది. ఓవైసీ కూడా గతంలో లాగా ఈ ఎన్నికను తేలికగా తీసుకోలేక పోతున్నారు. కనుకుపట్టనంతగా ప్రచారంలో సాగుతున్నారు. అత్యధికంగా మైనార్టీ ఓట్లు ఉన్న ఇక్కడ బీజేపీ విజయం సాధించడం కష్టం.. గత పది పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా విజయం సాధిస్తున్న మజ్లిస్ను ఢీకొట్టడం సాహసమే అయినప్పటికీ ఇక్కడ గెలుస్తామనే ధీమాతో బీజేపీ అభ్యర్థి అడుగులు వేస్తున్నారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎక్కువ సార్లు దాదాపు రెండు లక్షల మెజార్టీతో ఇక్కడ విజయం సాధించారు. ఇలాంటి పరిస్థితిల్లో మరొకరు ఇక్కడ విజయం సాధించడం అంత సులువు అవుతుందా? అనేది ప్రశ్నార్థకమే. మరో వైపు మజ్లిస్‌కు బద్ద శత్రువు అయినా ఎంబీటీ కూడా బరిలో నిలువలేదు. మాధవీలత నామినేషన్ దాఖలకు కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హాజరయ్యారు. ఆమెకు మద్దతుగా బేగంబజార్‌లో నిర్వహించిన ప్రచారంలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి రాజ్‌వర్ధన్‌సింగ్ రాథోడ్ పాల్గొన్నారు. చార్మినార్ నియోజకవర్గంలో నిర్వహించే రోడ్డు షోలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఆ తరవాత ఇప్పుడు పాతబస్తీ మార్మోగుతోంది. ఎక్కడికి వెళ్లినా మాధవీలత అన్న పేరు కనిపిస్తోంది. ఇంత వరకు హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రులు పెద్దగా పాల్గొన్నది లేదు. ఈ సారి అగ్రనేతలు హైదరాబాద్‌కు వస్తుండడంతో చాలా ఉత్కంఠ నెలకొంది. అమిత్‌షా రోడ్డు షోకు భారీ స్పందన వచ్చింది. అటు అభ్యర్థి, ఇటు అగ్రనేతలు హైదరాబాద్ ఎన్నికను సవాల్‌గా తీసుకోవడంతో ఓవైసీకి కూడా కంటిమీద కునుకు పట్టడం లేదు. ఇసి కూడా ఇక్కడి బూత్‌లపై దృష్టి పెట్టడానికి ఓవైసీ తప్పు పట్టారు. అంటే ప్రతి ఒక్కరూ ఇప్పుడు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. అన్నింటికీ మించి మాధవీలత హావభావాలు, సేవానిరతి, అనర్గళంగా మాట్లాడే తత్వం అన్నీ ఇప్పుడు పాతబస్తీలో ప్రచారాస్త్రంగా దూసుకుపోతున్నాయి. బీజేపీ మొదటి జాబితాలోనే ఆమే పేరును ప్రకటించడంతో మాధవీలత ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగాపర్యటిస్తున్నారు.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మినహా దాదాపు అందరు సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. నామినేషన్‌ను దాఖలు చేయడానికి ముందు నామినేషన్ పత్రాలను భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చార్మినార్ నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలసి బ్యాండ్ మేళాలతో ఆమె అట్టహాసంగా బయల్దేరి వెళ్లారు. బోగసు ఓట్లు, పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ రోజు మజ్లిస్ అక్రమాలు పాల్పడుతుందని, వాటిని అడ్డుకుంటే ఇక్కడ విజయం సాధించడం సులువని ఆమె స్పష్టం చేస్తోంది. అలాగే మజ్లిస్ హాయంలో హైదరాబాద్ ఏం అభివృద్ధి జరగలేదని ప్రచారం చేస్తోంది. పాతబస్తీలో మజ్లిస్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కేంద్రం సంక్షేమ పథకాల ప్రచారాన్ని చేస్తున్నారు. ట్రిపుల్ తలాక్, మైనార్టీ వర్గాల కోసం ప్రధాని చేపట్టిన పథకాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, యువత ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నింటికి మించి ఇన్నేళ్లుగా ఓవైసీ చేసిందేమిటన్న సవాళ్లతో మాధవీలత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. దీంతో దేశంలో హైదరాబాద్ నియోజకవర్గం ఇప్పుడు చర్చనయీాంశంగా మారింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 08 । 2024


# జగన్ ప్రభుత్వంలో ప్రజల ఆస్తులకు రక్షణ కరువు

- **ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ - 2022ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు బైరెడ్డి శబరి వినతి**

**నంద్యాల, మే 07 (పీపుల్స్ మోటివేషన్):**

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022 (ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం)తో ప్రజల ఆస్తులకు జగన్ ప్రభుత్వంలో రక్షణ కరువైందని, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్. కె. శ్రీనివాసులుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022 ను రద్దు చేయాలని కోరుతూ నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ.. ఈ చట్టం వల్ల అతి సులువుగా ప్రజల ఆస్తులను అన్యాక్రాంతం కావచ్చన్న భయం నెలకొందన్నారు. టైట్లింగ్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ ఆఫీలేట్ ఆథారాటి నియామాక సూత్రాలు, వివాదాల రిజిస్ట్రేషన్ నిర్వాహణ, యాజమాన్య హక్కుల వివాధాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్ర పూర్తిగా తొలగించడం, రిజిస్ట్రేషన్ కు సంబందించిన ఒరిజినల్ పత్రాలను అందించకపోవడం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారం చూపిన మార్గం రాష్ట్రంలోని సామాన్య రైతుకి ఈ చట్టం వల్ల న్యాయం దూరంకానుందని బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులు అన్యాక్రాంతమైనప్పుడు నేరుగా న్యాయస్థానంకు బాధితుడు వెళ్ళడానికి అవకాశం ఈ చట్టంలో లేదని, బాధితులు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని ఈ చట్టం చెబుతోందని ఆమె వివరించారు. ఇలాంటి నల్ల చట్టం తెచ్చిన జగన్ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేయాలా అని ఆమె ప్రశ్నించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఈ నల్ల చట్టం రద్దు చేస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారన్నారు.

# తనను ఎంపీగా గెలిపిస్తే జిల్లాను మరో కోస్తా ప్రాంతంగా మారుస్తా





- **బస్తిపాటి నాగరాజు**
- **నాయకులకు భారీ స్వాగతం పలికిన టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు**
- **ప్రచారాల్లో భాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు**

**కర్నూలు, మే 07 (పీపుల్స్ మోటివేషన్) :**

తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపిస్తే కర్నూలు జిల్లాని మరో కోస్తా ప్రాంతంగా మారుస్తానని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు హామీ ఇచ్చారు..కర్నూలు మండలం లోని గార్గేయపురం, పూడూరు, పడిదెంపాడు గ్రామాల్లో కోడుమూరు టిడిపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థిలతో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ప్రచారాల్లో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ని 25 పార్లమెంట్లల్లో అత్యధికంగా వెనుకబడింది కర్నూలు పార్లమెంటేనని, జిల్లాలో సరైన సాగునీటి వనరుల లేక ప్రతి ఏడాది తీవ్ర కరువు ఛాయలు అలుముకొని, బ్రతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు..చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీటిని ఇచ్చి కరువు, వలసలను నివారిస్తామని స్పష్టం చేశారు..అలాగే మిషన్ రాయలసీమ ద్వారా తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు...ఇక ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనలో రాష్ట్రం అంధకారంలో కి వెళ్లిందన్న నాగరాజు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.



# కర్నూల్లోని మాదిగలందరూ టి.జి భరత్‌ను గెలిపించాలి







- **టి.జి భరత్‌తో సమావేశమైన మందక్రిష్ణ**
- **టి.జి కుటుంబం రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ**

**కర్నూలు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందించిన టి.జి కుటుంబం రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ అన్నారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్‌ను ఆయన కార్యాలయంలో మందక్రిష్ణ మాదిగ కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం మందక్రిష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి.. టిడిపి, జనసేన, బీజేపీ కూటమిని బలపరుస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్ మర్చిపోలేని సహకారం అందించారని ఆయన చెప్పారు. ఎమ్మార్పీఎస్ అంటే ఇప్పుడు దేశ వ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు. అయితే ఎమ్మార్పీఎస్ పేరు ఎవరికీ తెలియని సమయంలోనే ఆయన పెద్దన్నలా ముందుండి సహకరించారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ వచ్చాకనే మాదిగలు తలెత్తుకొని తిరుగుతున్నారని, కులం పేరు ధైర్యంగా చెప్పుకుంటున్నారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ ఎదుగుదలలో టి.జి వెంకటేష్ పాత్ర కీలకమన్నారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన టి.జి భరత్‌ను గెలిపించేందుకు మాదిగలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. టి.జి కుటుంబం రుణం తీర్చుకునేందుకు ఇదే సరైన సమయం అన్నారు. కర్నూలు నియోజకవర్గంలోని మాదిగలు ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఓటు మాత్రం టి.జి భరత్‌కే వేయాలని ఆయన కోరారు. టి.జి భరత్‌ను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మాదిగలు, ఉప కులాలు నిద్రాహారాలు మాని కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

**హైదరాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):** సికింద్రాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపుతోనే సాధ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఈ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సమస్యల పరిష్కారమేనని అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని చెప్పారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

# ప్రజల భూములను కాజేసేందుకు ల్యాండ్ టైటిలింగ్

- **ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పై కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ప్రెస్ మీట్**





**కర్నూలు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రజల భూములను కాజేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తో జగన్ పన్నాగం పన్నారని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు మండిపడ్డారు. కర్నూలు టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగరాజు మాట్లాడారు..జగన్ జీవో నెంబర్ 512 ను తీసుకొచ్చి మన భూములను ప్రమాదంలోకి పడేస్తున్నారని ఆరోపించారు.. ఒక్కసారి జీవో అమలులో కి వస్తే మన ఆస్తులు జగన్ చేతిలోకి వెళ్లిపోతాయన్నారు..అలా జరిగితే జగన్ అందరి ఆస్తులను తీసుకెళ్లి ప్రపంచ బ్యాంకులో తాకట్టు పెడతారన్నారు..ఇక చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను రద్దు చేస్తారన్న నాగరాజు, ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

# రామాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

- **రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సమక్షంలో**



**పెబ్బేరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన బుడగ జంగాల కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం పెబ్బేరు మండల మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు, పెబ్బేరు మండల అధ్యక్షులు, ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి అదేవిధంగా టౌను అధ్యక్షులు కార్వాకుల వెంకట రాములు యాదవ్, ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి నివాసంలో బుడగ జంగాల సంఘం పెద్దలకు, అదేవిధంగా వారి కులస్తులందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.అలాగే వనపర్తి నియోజకవర్గ ఏఐసిసి, కోఆర్డినేటర్, యువ నాయకులు జిల్లెల్ల ఆదిత్య రెడ్డిని కలవడం జరిగింది. అనంతరం చిన్నారెడ్డి ఈ విధంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేసుకుంటూ ముందుకు వెళ్తుందని, అదేవిధంగా అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రామాపురం గ్రామ అధ్యక్షులు సహదేవుడు, ఈశ్వర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రామ్మోహన్ రెడ్డి బాలరాజు రామకృష్ణ గుమ్మడం హరిబాబు తోమలాపల్లె కృపాకర్ గుర్రం గడ్డ రాజు రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం

- **ప్రజా పాలనకే పట్టం కట్టండి**
- **వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**

**పెబ్బేరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**



పెబ్బేరురాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిన పార్టీకే పట్టం కట్టాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, అరవింద్, రాజు, కురుమూర్తి, రాములు, అంజి, రమణ, వెంకటేష్, బోయ ముని తదితరులు పాల్గొన్నారు.

బుధవారం । మే । 08 । 2024

04 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఐదేళ్లు ప్రజలకు కష్టం రాకుండా చూసుకుంటా : టీజీ భరత్








కర్నూలు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-

ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపిస్తే.. ఐదేళ్లపాటు కర్నూలు నియోజకవర్గ ప్రజలకు కష్టం రాకుండా చూసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 45వ వార్డు మమతా నగర్, ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రాంతం, 44వ వార్డు రామలింగేశ్వర్ నగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డమ్మీ ఈవీఎం మిషన్లు చూపించి.. ఎలా ఓటు వేయాలో ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పెట్టుబడులు రాక రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రత్యేక రాయితీలు ప్రకటించి.. ఏపీకి కంపెనీలు తీసుకువస్తారని అన్నారు. ఇక కర్నూలుకు తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో కర్నూలు రూపురేఖలు మార్చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి.. తన పనితీరు చూడాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

## చాబోలు సుగాలమెట్ట గ్రామాలలో పర్యటించిన ఫరూక్




నంద్యాల, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-

నంద్యాల మండలం చాబోలు సుగాలమెట్ట గ్రామాలలో మంగళవారం నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట తప్పను, మడమ తిప్పను అన్నాడు ఇప్పుడు మోసానికి ప్యాంటు షర్టు వేస్తే అచ్చు జగన్ లాగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల్ని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజా గళం ఏర్పడింది. పొత్తు కోసం త్యాగం చేసి మొదటి అడుగు వేసింది మన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రశ్నించే గొంతుక పవనన్న ... ప్రజల తరపున పోరాడేది పవన్ అన్న రాష్ట్రాన్ని రాబోయే రోజుల్లో మీ సహకారంతో సంక్షేమం, అభివృద్ధిని, బోడెద్దుల బండిల ముందుకు తీసుకువెళ్తామన్నారు. కానీ ఈరోజు అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు గ్రామాలను విస్మరించి గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవడం లేదని కాబట్టి ప్రజలందరూ వీటన్నిటిని గమనించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నీకు అభివృద్ధి జరిగింది కాబట్టి తెలుగుదేశానికి ఓటు వేయాల్సిందిగా కోరుతున్నామన్నాడు. నేను గెలిచిన వెంటనే సుగాలి మెట్ట, చాబోలు గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి, వాటికి కావలసిన సౌకర్యాలు, మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను , నంద్యాల ఎంపీగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్‌ను ఓట్లు అభ్యర్థించిన అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి

- బిజెపి క్యాంప్‌లో మార్నింగ్ వాక్ సందర్భంగా




పెబ్బేరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో మార్నింగ్ వాక్ లో పాల్గొని వాకర్సుతో ముచ్చటించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ తరపున మంగళవారం రోజు బిజెపి క్యాంప్ లో మార్నింగ్ వాక్ లో పాల్గొని వాకర్స్ ను ఓటు అభ్యర్థించి, భారతదేశానికి నరేంద్ర మోదీ నాయకత్వం ఈ దేశానికి చాలా అవసరమని నరేంద్ర మోదీ, బలపరిచిన భరత్ ప్రసాద్ గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో వేమారెడ్డి కృష్ణ కుమార్ రెడ్డి, కంచె ఆంజనేయులు, పెబ్బేరు టౌన్ బిజెపి నాయకులు యువకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టీజీ భరత్ గెలిస్తేనే నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తు : టిడిపి నేతలు

- టిడిపిలో చేరిన జొహరాపురంకు చెందిన నిరుద్యోగ యువకులు



కర్నూలు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ విజయం సాధిస్తేనే నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు వై.వి రమణ, ఎం.వి నారాయణ అన్నారు. కర్నూల్ నగరంలోని టీజీ భరత్ పొలిటికల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జోహారపురంకు చెందిన 70 మంది యువకులు టిడిపి నాయకులు వై.వి రమణ, ఎం.వీ నారాయణ ఆధ్వర్యంలో రాజు నాయకత్వంలో కర్నూల్ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి నేత టీజీ భరత్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిడిపి నాయకులు వైవి రమణ, ఎంవి నారాయణ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీజీ భరత్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కోరారు. కర్నూలు ఎమ్మెల్యేగా టీ.జీ. భరత్ విజయం సాధిస్తే ఆయనకున్న పరిచయాలతో కర్నూల్ నగరంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జొహరాపురం చెందిన నిరుద్యోగ యువకులు టిడిపి అభ్యర్థి టీజీ భరత్ విజయమే లక్ష్యంగా టిడిపిలో చేరడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ మాట్లాడుతూ తన విజయం కోసం యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరడం అభినందనీయమని చెప్పారు. టిడిపి అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 08 । 2024


# "హలో వికలాంగుడా మనల్ని నట్టేట ముంచిన వైసిపిని ఓడిద్దాం

- మనల్ని హక్కున చేర్చుకునే ఎన్డీఏ కూటమిని గెలిపిద్దాం
- జిల్లా జేపీసీ అధ్యక్షులు బి సి నాగరాజు

**ఆలూరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం ఆలూరు టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ" (జేపీసీ) అధ్యక్షులు బి సి నాగరాజు ఎన్డీఏ కూటమైన టిడిపి, బిజెపి, జనసేన పార్టీ లు బలపరిచిన ఆలూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరభద్ర గౌడ్ ని జేపీసీ అధ్యక్షులు బి సి నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు కలిసి గత వైసిపి ప్రభుత్వం కేవలం వికలాంగులకు మూడు వేల పెన్షన్ ఇస్తూ, వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను దూరం చేసిందని, తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కానీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఆరు వేల పెన్షన్ పెంచుతామని, అలాగే వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను అందిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్కు తగిన నిధులు కేటాయిస్తామని వారి మేనిఫెస్టోలో తెలిపారని అందుకే వీరికి యావత్ వికలాంగుల సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు, అందుకే యావత్ రాష్ట్ర వ్యాప్తంగా, అలాగే ఆలూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఏ ఒక్క వికలాంగుడి ఓటు చీలకుండా వికలాంగుల ఓటు బ్యాంకు తో గద్దెనెక్కిస్తామని పేర్కొన్నారు, నియోజకవర్గ పరిధిలోని ఆలూరు, హాలర్వి, అస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హొలగుంద వికలాంగులు తప్పకుండా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించుకున్న వీరభద్ర గౌడ్ సైకిల్ గుర్తుకు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ద్వారా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించుకున్న వీరభద్ర గౌడ్ సైకిల్ గుర్తుకు తప్పకుండా ఓటు వేసి గెలిపించాలని తప్పకుండా వికలాంగుల సామాజిక సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులైన సిద్దప్ప, రామలింగ, నర్సింహులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలోకి భారీ వలసలు

- బిజెపి మండల అధ్యక్షుడు బోడారవికుమార్ ఆధ్వర్యంలో30కుటుంబాలుబిజెపిలోకి చేరిక



**దేవనకొండ, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం దేవనకొండ మండలం లోని పల్లెదొడ్డి గ్రామం లో బిజెపి మండల అధ్యక్షుడు అయినటువంటి బోడ రవికుమార్ కి పూలదండలు వేసి శాలువలు వేసి కార్యకర్తల సత్కరించడం జరిగింది తరువాత సుమారు 30 కుటుంబాలు దేవనకొండ బీజేపీ మండల అధ్యక్షుడు బోడా రవి కుమార్ ఆధ్వరం లో బిజెపి పార్టీ లో 30 కుటుంబాలు చేరడం జరిగింది మండల అధ్యక్షుడు అయినటువంటి బోర్డర్ రవికుమార్ కార్యకర్తలకు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు బోర్డర్ కుమార్ గారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పై అభిమానం తో ఆయన చేసిన కృషి సేవలకి మెచ్చి అలాగే మోడీ వల్లనే గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయి అని మెచ్చి బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది అలాగే మరి కొందరు కూడా త్వరలోనే చేరుతారు అని గ్రామ ప్రజలు విశ్వాసం చేయడం జరిగింది ....అలాగే ఎన్డీయే కూటమి తరపున వీరభద్ర గౌడ్ ని అత్యధిక మెజారిటీతో జెలిపించు కుంటామని మండల బీజేపీ అద్యక్షుడు బోడా రవి కుమార్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో గొల్ల రాజు ,హరి ,మల్లేష్ , రాఘవేంద్ర, చిన్నమధు, బోయరాజు, హేమంతు, మునిస్వామి,కేశవ ,బోయ రాజు, ఉద్దె వెంకటేష్,హనుమేష్ , బాలు, జయచంద్ర, కుమార్,శేఖర్,మహేంద్ర,....తదితరులు పార్టీ కండువా వేసుకొని పార్టీ లో చేరడం జరిగింది.

## అవినాశ్ అమాయకుండంటే నమ్మాలా

**కడప, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

వివేకా హత్య కేసులో సాక్ష్యాలు తుడిచేస్తుంటే ఎంపీ అవినాష్రెడ్డి ఎందుకు మౌనం వహించారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా కమలాపురంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. వివేకా హత్య జరిగిన రోజు ఎవరు చంపారో మాకు కూడా తెలియదు. సీబీఐ సాక్ష్యాలు, ఆధారాలను సేకరించాకే అవినాష్ హస్తం ఉందని తెలిసింది. ఆయన ఎవరెవరితో మాట్లాడారో ఫోన్ రికార్డులు స్పష్టం చేశాయి. అవినాష్ అమాయకుడని సీఎం జగన్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి చెబుతున్నారు. వాళ్లను అమాయకులంటే ఎవరైనా నమ్ముతారా? రూ.40 కోట్లు చేతులు మారినట్లు ఆధారాలున్నాయి. ఇన్ని సాక్ష్యాలున్నా ఐదేళ్లుగా అవినాష్పై ఒక్క చేయి కూడా పడలేదెందుకు సాక్షాత్తూ ముఖ్యమంత్రే అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ను కాపాడుతున్నారని షర్మిల ఆరోపించారు. కడప ఎంపీగా తనను గెలిపిస్తే ఇదే జిల్లాల్లో నా ఇంటికి వచ్చి కలవొచ్చు .. అవినాష్ రెడ్డి గెలిపిస్తే జైలుకి వెళ్లి కలవాల్సి ఉంటుందని షర్మిల అన్నారు. న్యాయానికి - నేరానికి మద్య జరుగుతున్న పోరాటం కడప ఎన్నికలని స్పష్టం చేశారు. పంచడానికి తన వద్ద డబ్బు లేదని.. వైఎస్సార్ బిడ్డగా మీ ప్రేమ అభిమానం తన సొంతమన్నరు. రవీంద్రనాథ్ రెడ్డి ఎంత డబ్బులు ఇచ్చినా నా కోసం తీసుకోండి.. నా మేనమామ నాకోసం ఇస్తాడు..ఎంత ఇచ్చినా తీసుకోండని సూచించారు. మేనమామ కి భాధ్యత ఉంటుంది కదా అని సెటైర్ వేశారు. రవీంద్రనాథ్ రెడ్డి కి ఓటు వేశారు ఒక్క పని అయినా చేశారా అని ప్రజలను ప్రశ్నించారు. లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తాం అన్నారు..ట్టటెడు మట్టి తియ్యలేదన్నారు. సర్వారాయ ప్రాజెక్ట్ ను పూర్తి చేయలేదు. సర్వారాయ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏమో కానీ... రవీంద్రనాథ్ రెడ్డి చేపల చెరువు,రొయ్యల చెరువు కి నీళ్ళు వస్తున్నాయని మండిపడ్డారు.

## ఆలూరు గడ్డపై టిడిపి జెండా ఎగరవేస్తాం వీరభద్ర గౌడ్

- ప్రజల అభ్యున్నతికి పాటుపాడే ప్రజా సేవకుడు... వేదావతి భగీరధుడు.. మన వీరభద్రుడు







- ఆలూరు ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ

**దేవనకొండ మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**



మంగళవారం ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలంలో అల్లరిదిన్నే, కప్ప ట్రాళ్ల, జిల్లెడబుడగల, పల్లెదొడ్డి, వెంకటాపురం, తలమారి గ్రామ లలో ఎన్నికల ప్రచారం నిరహిం చిన, ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ. గ్రామ ప్రజలు వీరభద్ర గౌడకి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రచారంలో ప్రియతమ నాయకుడుకి జనం నీరజనం పలికారు. హలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూబాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. పాల్గొనడం జరిగింది పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సూన్యం అని తెలిపారు. వీరభద్ర గౌడ నన్ను గెలిపించండి, అభివృద్ధి అంటే ఏంటో నేను చేసి చూపిస్తా.. సైకిల్ గుర్తికి ఓటు వేసి, వేయించి ఆకాండ మెజారిటీతో గెలిపించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ విజయ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్రనాయుడు, ఎంపీటీసీ మల్లికార్జున, దేవనకొండ ఇంచార్జి వెంగళదొడ్డి మల్లికార్జున రెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు, బిజెపి, జనసేన, నాయకులు, అభిమానుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూమా విఖ్యాత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో పూజలు చేసిన నాయకులు
- భూమా కుటుంబం చేసిన సేవలను కొనియాడిన తుమ్మల నవ కాంత్



**ఆళ్లగడ్డ, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆళ్లగడ్డ పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం యువ పొలిటికల్ లీడర్ భూమా విఖ్యాత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రవరం మండల పరిధిలోని తుమ్మల కొట్టాల టిడిపి నాయకులు తుమ్మల నవకాంత్,నారాయణ వారి అనుచరులు, కార్యకర్తలతో ఆళ్లగడ్డలోని భూమా నివాసంలో భూమా విఖ్యాత్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భూమా విఖ్యాత్ రెడ్డి చేతుల మీదుగా కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మంచి మనసున్న భూమా ఫ్యామిలీ నుండి భూమా వారసుడిగా, యువనేత గా రాజకీయాల్లో భూమా విఖ్యాత్ రెడ్డి రాణిస్తున్నాడన్నారు. ఈ ఎన్నికల్లో భూమా విఖ్యాత్ రెడ్డి సోదరి భూమా అఖిల ప్రియను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. భూమా ఫ్యామిలీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలను భూమా విఖ్యాత్ రెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా ఆలయాల్లో పూజలు చేశారు.

## మేనిఫెస్టోలో మహిళలకు వరాల జల్లు ప్రకటించిన టిడిపి

- మహిళల సంక్షేమానికి టిడిపి పార్టీ కట్టుబడి ఉందిబిబిటిడిపి మద్దతు తెలిపి గెలిపించండి
- ఓటర్లను అభ్యర్థించిన టిడిపి స్టేట్ వారియర్స్ సభ్యుడు ఉల్లి వెంకట సుబ్బయ్య



**శిరివెళ్ల, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

టిడిపి మేనిఫెస్టోలో మహిళలకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వరాల జల్లు ప్రకటించాడనీ, మహిళల సంక్షేమానికి టిడిపి పార్టీ కట్టుబడి ఉందని టిడిపి స్టేట్ వారియర్ సభ్యుడు ఉల్లి వెంకట సుబ్బయ్య, మాజీ ఎంపిటిసి తనీషా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన శిరివెళ్ల లో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మహిళలు, అన్నివర్గాల ప్రజలు, రైతుకు టిడిపికి మద్దతు ఇవ్వాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో లో ప్రతి మహిళకు నెలకు రూ.1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు అమ్మఒడి, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేయనున్నారని చెప్పారు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. ఈనెల 13వ తేదిన సైకిల్ గుర్తు పై ఓటు వేసి టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖ్యాయం

**నిజామాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

త్వరలోనే కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత కాంగ్రెస్ కనుమరగువుతుందని పేర్కొన్నారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు జక్రాన్పల్లిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల హామలు అమలు చేయని రేవంత్ రెడ్డికి రాష్టాన్ని పాలించే అర్హత లేదని అన్నారు. మోదీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. భారత ముస్లింలకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇస్తే.. ఏడాదిలో జక్రాన్పల్లి ఎయిర్ఫోర్టు పూర్తి చేస్తామని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు





- అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ
- ఓటు మక్కు వినియోగించుకున్న అమిత్ షా
- భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ

**న్యూఢిల్లీ, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛెయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో్ 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్..లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

## కూటమికి అధికారం మన భవిష్యత్తుకు బంగారం : గౌరు చరిత రెడ్డి





**కల్లూరు/పాణ్యం, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు అర్బన్ 19 వ వార్డులో పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు. దోచుకో దాచుకో అనే నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు . జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసి రకం మద్యంతో అనేక కుటుంబాలు రోడ్డున పడేశారని ఆరోపించారు. వైకాపాధికారంలోకి వచ్చింది మొదలు ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంస పాలనకు తెరలేపిందన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికి మేలు జరిగిందని , అటువంటి మంచి పాలన కావాలంటే, త్వరలో జరగనున్న ఎన్నికల్లో పాణ్యం ఎమ్మెల్యేగా తనను, నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల కన్వీనర్ తపాల శీను జడ్పిటిసి కిట్టు





**దేవనకొండ, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం రోజున దేవనకొండ మండలంలోని సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటింటికి గడప గడపకి వీధి వీధికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తూ జగనన్న మేనిఫెస్టోని వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి బూసినేని వీరుపాక్షి కి ఓటు వేసి మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి బివై రామయ్య కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తపాల శీను మరియు జడ్పిటిసి అయినటువంటి కిట్టు ప్రజలకు తెలియజేశారు ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి వీరుపాక్షి ని మరియు ఎంపీ అభ్యర్థిబి వై.రామయ్య గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేసుకునే వ్యక్తులని తెలియజేశారు. తమకు ఎన్ని సమస్యలు ఉన్న గెలిచిన వెంటనే తమ సమస్యలను పరిష్కారం చేస్తారని ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులకు ఓటు వేయాలని తెలియజేశారు వినిపించేదే ఒకటే మాట ఫ్యాన్ గుర్తుకి మన ఓటు మా నమ్మకం నువ్వే జగన్ మళ్లీ నువ్వే రావాలి జగన్ అని జోరుగా సాగుతున్న దేవనకొండ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం మేము సిద్ధం మా బూత్ అంత సిద్ధం అంటూ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు వైసీపీ మండల నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కామినహాల్ గ్రామంలో పర్యటించిన టీడీపీ యువనేత గిరిమల్లేశ్ గౌడ్





**ఆలూరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కుమారుడు గిరిమల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగాజనం వచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూ.. బాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది. ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో కామినహాల్ గ్రామ టీడీపీ నాయకులతో పాటు మండల వివిద గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి పెద్దపీట: రాహత్ అబ్దుల్ జబ్బర్



**నందికొట్కూరు, మే 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోని 19వ వార్డులో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాహత్ అబ్దుల్ జబ్బర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే అని కొనియాడారు. మే 13న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యేగా ధారా సుధీర్ ను, నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అహ్మద్, ఉపాధ్యక్షుడు ఉపేంద్ర రెడ్డి, కోట భాస్కర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సెంట్రింగ్ వలి హాషం , వైసీపీ యువ నాయకుడు షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌తో సెల్ఫీల కోసం పోటీ

**అభిమానుల తాకితిడితో పవన్ కాలికి గాయం**

**అమరావతి, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా 5 రోజుల సమయమే ఉండటంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విస్తృత్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏపీలో రికార్డు స్థాయిలో ఎండలు ఉన్నప్పటికీ జనసేనాని ప్రచారంలో దూసుకెళ్తునే ఉన్నారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజమండ్రి, అనకాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సభలో పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో విశ్రాంతి లేకుండా పవన్ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. అయితే అభిమానులు సెల్ఫీలు దిగే సమయంలో పవన్ కళ్యాణ్ కాలి బొటన వేలికి గాయం అయినట్లు తెలుస్తోంది. రేణిగుంట విమానాశ్రయానికి కాలికి కట్టుతో పాటే పవన్ వచ్చారు. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిన్న అనకాపల్లి ఎన్నికల ప్రచార సభలోనే జనసేనాని కాలికి గాయం అయినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు జనసేన అభిమానులు, కూటమి నాయకులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఆ సమయంలోనే కాలి వేలికి గాయం అయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ సభ కావడంతో పవన్ వ్యక్తిగత భద్రత సిబ్బందిలేని సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. కాలి వేలికి కట్టుతోనే నేడు తిరుపతిలో టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. జనసేనాని కాలికి గాయం కావడంతో కూటమి నేతలు, ఆయన వీరాభిమానులు ఆందోళన చెందుతున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 08 । 2024



# కేజ్రీవాల్ బెయిల్‌పై వాడీవేడీ వాదనలు

**న్యూఢిల్లీ, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్ అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి కాదు.. ఆయనకు బెయిల్ ఎందుకు ఇవ్వకూడదని ఈడీని ప్రశ్నించింది. ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరంఉందని అభిప్రాయపడింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. ఈడీ తరపున న్యాయవాది తుషార్ మెహతా, కేజ్రవాల్ తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి వస్తాయని అభిప్రాయపడింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకుల పట్ల భిన్నంగా వ్యవహరించడం తమకు ఇష్టం లేదని తెలిపింది. అయితే బెయిల్ మంజూరు చేస్తే సీఎంగా కేజ్రీవాల్ అధికారిక బాధ్యతలు నిర్వర్తించ వద్దని సూచించింది. అయితే సుప్రీం అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అని ప్రత్యేకంగా బెయిల్ ఇవ్వడం సరికాదు. నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎంపీలు ఎమ్మెల్యేలందరికీ బెయిల్ ఇస్తారా? - సీఎం అయినంత మాత్రాన మినహాయింపు ఉండదు. రాజకీయ నాయకులకు మినహాయింపు ఇస్తున్నామా? ఎన్నికల ప్రచారం మరింత ముఖ్యమా. 6 నెలల క్రితం విచారణకు పిలిస్తే కేజ్రీవాల్ సొంత కారణాలతో విచారణకు రాలేదు. అతను సహకరించి ఉంటే, అరెస్టు చేయాల్సిన అవసరం వచ్చేది కాదు. ఇప్పుడు ఎన్నికల ప్రచారం చేయాలనుకుంటున్నాను అని వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి సమన్లకు గైర్హాజరయ్యారు, ఇది తప్పుడు సందేశాన్ని పంపుతుంది. సీఎం సంతకం లేకపోయినా పరిపాలన ఆగలేదు అని ఈడీ వాదించింది. సీఎం సంతకం లేదని ఎల్జీ ఫైల్స్ ఆపుతున్నారని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదించారు. కేజ్రీవాల్ కి షరతులతో కూడిన బెయిల్ ఇవ్వొచ్చు.. గతంలో చంద్రబాబుకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చారు అని కోర్టుకు చెప్పారు. ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీం మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పు ఇవ్వనుంది.

# పంటల బీమాపై రైతుల్లో కానరాని అవగాహన

- పంటలు దెబ్బతింటే ప్రభుత్వంపైనే ఆధారం
- రైతులను చైతన్యం చేయడంలో వ్యవసాయశాఖ విఫలం

**న్యూఢిల్లీ, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాలవర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయకపోవడంతోనే బీమాకు దూరమవు తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఈ సీజన్‌లో అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటల కు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లు తున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి.

# పోలవరం ఎప్పటికి పూర్తయ్యేనో ?

- పూర్తి చేయించే బాధ్యత కేంద్రానిదే

**అమరావతి, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

పోలవరం జాతీయ ప్రాజెక్ట్కు డబ్బులు ఇచ్చిన ఆపూర్తి చేయలేదన్న విషయాన్ని ప్రధాని మోడీ కూడా బయటపెట్టారు. తగిన వ్యూహం లేకపేప్రాజెక్టును పూర్తి చేయలేక పోయారు. దీనిని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిది. అలాగే సకాలంలో నిధులు విడుదల చేసి పూర్తి చేయాల్సి ఉంది. గత పదేళ్లుగా చంద్రబాబు, జగన్‌ల తప్పిదాల వల్ల పోలవరం పూర్తి కాకుండా పడకేసింది. ఇప్పుడు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అయితే దీనిలో ఏవైనా అవకతవకలు లేదా నిధుల దుర్వినియోగం ఉంటే ఎపి ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. నిధుల దుబారాను అరికట్టవచ్చు. కానీ పోలవరంపై నేటికీ స్పష్టమైన విధానం లేకుండా సాగుతోంది. చంద్రబాబు హయాంలో పోలవరం నిర్మాణాలను పరిశీలించిన దాదాపు 70శాతం నిర్మాణాలు పూర్తి కావచ్చాయని ప్రకటించారు. కానీ జగగన్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఇంకా పనులు కొనసాగుతున్నాయి.కేంద్రం కూడా పర్యవేక్షణ చేయడం లేదు. జాతీయ ప్రాజెక్ట్ పోలవరం విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తప్పిదాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం కావడం, డయాఫ్రామ్ వాల్ కూలిపోవడం వంటి నిర్లక్ష్యం సరికాదు. అయితే పోలవరంపై వైసిపి,టిడిపిలు పరస్పర విమర్శలు తప్ప అసలు పనులు ఎంతమేరకు వచ్చాయన్న దానిలో స్పష్టత ఇవ్వడం లేదు. సోమవారంను పోలవారంగా భావించి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు పనులు పూర్తికి శ్రీకారం చుట్టామన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీలకు లక్ష్యాలను నిర్ణయించి పరుగులు పెట్టించామని అన్నారు. గ్రావిటీ ద్వారా నీరందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ మేరకు రైతులకు హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు చెప్పారు. రాజకీయ ప్రత్యర్థులను, వారికి సహకరించే సంస్థలను ముప్పుతిప్పలు పెట్టడానికై ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్లను విచ్చలవిడిగా వినియోగించడాన్ని చూస్తున్నాం. పోలవరం విషయంలో కూడా నిజాలు నిగ్గుతేల్చాలి. అలాగే పెరిగిన వ్యయానికి అనుగుణంగా నిధులు విడుదల చేయాల్సి ఉంది.

# తెలంగాణలో కాస్త ఉపశమనం

- అక్కడక్కడా చిరుజల్లులు
- నగరంలో పలుచోట్ల స్వల్ప వర్షం
- కొన్నిచోట్ల చల్లబడ్డ వాతావరణం

**హైదరాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

మండుతున్న ఎండల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాస్త ఉపశమనం కలిగింది. ఉరుములతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్‌లోనూ కొన్నిచోట్ల చిరుజల్లులు కురవడంతో తెల్లవారుతుండగానే ప్రజలు హమ్మయ్యా అంటూ ఉపశమనం పొందారు. తెలంగాణ వ్యాప్తంగా ఐదురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీనివల్ల ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. మంగళ, బుధవారాల్లో దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఇప్పటికే కురుస్తున్న వర్షాలతో ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత కొనసాగగా.. దక్షిణ తెలంగాణ మాత్రం కాస్తంత చల్లబడింది. ఇప్పటి వరకు 45 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఇప్పుడు కొంచెం దిగొచ్చాయి. నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. రానున్న ఐదురోజులపాటు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావారణశాఖ హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం బలహీనపడినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మార్చి మధ్యలో నుంచే నిప్పులు కురిపిస్తున్న భానుడి దెబ్బకు ఉడికిపోతున్న తెలంగాణలో వర్షాలు కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఆది, సోమవారాల్లో కురిసిన వానతో వాతావరణం కాస్త చల్లబడింది. కొన్నిచోట్ల వడగండ్ల వాన కురిసింది. అత్యధికంగా నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాలలో 6.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లా ఆత్మకూరులో 4.7 సెంటీమీటర్ల వర్షం పడింది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలో 3.5 మి.మీ, నల్లగొండ జిల్లా గుండ్లపల్లి మండలం సింగరాజ్‌పల్లిలో 3.3 మి.మీ, ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో 2.0 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ తెలిపింది. ఎండుతున్న ఎండల నుంచి చిరుజల్లులు హైదరాబాద్ నగరవాసులకు కొంచె ఉపశమనం కలిగించాయి. సోమవారం సాయంత్రం నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. మంగళవారం ఉదయం కూడా వాతావరణం చల్లబడటంతోపాటు వివిధ ప్రాంతాల్లో వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచే తేలికపాటు జల్లులు కురుస్తున్నాయి. ఒకవైపు వర్షాలు కురుస్తున్నా....మరోవైపు అధిక ఉష్ణోగ్రతలునమోదవుతూనే ఉన్నాయి. జగిత్యాల జిల్లా గుల్లకోట, అల్లీపూర్‌లో అత్యధికంగా 46.8 డిగ్రీలు, పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.4, సుగ్లాంపల్లి, జగిత్యాల జిల్లా కోల్వాయిలో46.3, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 46.2, జగిత్యాల జిల్లా గోదూరులో 46.1, కుమ్రంభీం జిల్లా తిర్యాణీ, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 46, వెల్గనూర్‌లో 45.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మే నెలలో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు ఎండలకు అల్లాడిపోతున్నారు.

# మండుటెండలకు కూరగాయల ధరలు పైపైకి

- అమాంతంగా పెరిగిన టమాటా తదితర ధరలు
- భూగర్భ జలాలు అడుగంటడంతో తగ్గిన దిగుబడులు

**హైదరాబాద్, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

మండు వేసవి మరింత వేడెక్కి ఎండలు భగభగమండుతున్నాయి.. ఉదయం 10గంటల నుంచి వడగాల్పులు వీస్తున్నాయి. పది నిమిషాలు రోడ్డుపై తిరిగితే నడినెత్తి చుర్రుమంటోంది. నాలుక తడారిపోతోంది.. మనిషి పరిస్థితి ఇలా ఉంటే..ఇక జంతువులు చెట్టూ చేమా పరిస్థితి చెప్పాల్సి లేదు. మార్కెట్లలో కూరగాయల ధరలు ఎండల తీరుగానే భగ్గుమంటున్నాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి..రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. ఒక పక్క ఎండ సెగ..మరో పక్క కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ప్రజలు నిత్యం వినియోగించే టమాటా చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే మళ్లీ 45 నుంచి 50 రూపాయలకు కిలో పెరిగింది. నిత్యం వాడే ఉల్లి ధరలు మళ్లీ 25పైనే పలుకుతన్నాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. వేసవి ప్రభావం తీవ్రంగా ఉండటంతో భూమిలోని తేమ గంటల వ్యవధిలో ఆవిరవడంతో పంటలకు నీరు అందని పరిస్థితి. ఏర్పడుతోంది. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు,వడ గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.40కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో 50 వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.25 నుంచి రూ.45కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. టమోటా, బీర, గోరు చిక్కుడు సాగు చేసిన రైతులు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. తీరా ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో ఎండలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. ఎండ తీవ్రత కారణంగా పంట ఎండిపోయింది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. ఎండల తీవ్రత ఇదే స్థాయిలో ఉండి, వర్షాలు పడకపోతే భూగర్భ జలాలు మరింత తగ్గిపోయి పంటలు ఎండిపోతాయి. ఇప్పటికే 80 శాతం కూరగాయల పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు. ఇలాగే ఎండలు కొనసాగితే ధరలు మరింతగా మండే ప్రమాదం కనిపిస్తోంది.

# విజయవాడలో కానరాని పచ్చదనం

- చెట్లు లేక మండుతున్న వాతావరణం
- ఉపశమనం పొందలేక అగచాట్లు

**విజయవాడ, మే 7 (పీపుల్స్ మోటివేషన్):**

వేసవి తాపం నుంచి ప్రధానంగా జనాన్ని కాపాడేది.. కాస్త నీడ మాత్రమే. విజయవాడలోని బందరు, ఏలూరు ప్రధాన రోడ్లు, జాతీయ రహదారి పక్కన ఎక్కడా ఒక్క చలువపందిరి వేసింది లేదు. దీంతో.. జనం ఎక్కడా నిలబడేందుకు సైతం కాస్త నీడ ప్రాంతం లేకపోవడంతో విలవిలలాడిపోతున్నారు. గతంలో జాతీయ రహదారి పక్కన ఉండే చెట్ల కింద కూర్చుని సేదదీరేవాళ్లు. ప్రస్తుతం వాటన్నింటినీ కొట్టేయడంతో.. పనుల కోసం వచ్చేవాళ్లు, యాచకులు, చిరువ్యాపారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. రహదారుల పొడవునా.. అక్కడక్కడా ఎండకు తాళలేక సొమ్మసిల్లి పడిపోతున్న యాచకులు కనిపిస్తున్నారు. ఇంక నగరంలోని ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద పరిస్థితి.. అత్యంత దారుణంగా ఉంటోంది. వాహనం రెండు మూడు నిమిషాలు ఆపితే.. ఎండ వేడికి వాహనదారులు డంగై పోతున్నారు. ఎండల నుంచి ప్రజలను కాపాడేందుకు.. అన్ని రకాల చర్యలూ చేపడుతున్నామంటూ ప్రకటించిన అధికారులు వాస్తవంగా చూస్తే.. కనీస ఏర్పాట్లూ చేయడం లేదు. ప్రధానంగా విజయవాడలో కనీసం చలువ పందిళ్లు సైతం.. రహదారుల పక్కన ఏర్పాటు చేయలేదు. గుంటూరులో కొన్ని ప్రాంతాల్లో అధికారులు చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. కానీ.. విజయవాడ నగరంలో ఎక్కడా ఒక్క చలువ పందిరి వేసిన దాఖలాలు లేవు. ఆకుపచ్చని గుడ్డలను ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు వేచిఉండే ప్రాంతాలకు పైన పందిళ్లలా కడుతున్నారు. జనం బయటకు రావొద్దంటూ.. ప్రకటనలు విడుదల చేస్తున్నారు. కానీ.. వస్తున్న వారిని రక్షించేందుకు ఏం చేస్తున్నారనేది ఆలోచించే నాథుడే లేడు. ఎండ నుండి కాపాడేందుకు.. జనానికి ఏం అవసరమనేది గుర్తించి చేసే పరిస్థితి లేదు. విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. అత్యవసర పనులపై వచ్చేవాళ్లు.. ఎండవేడికి విలవిలలాడుతూ.. ఎక్కడికక్కడ కూలబడిపోతున్నారు. రోడ్ల పక్కన.. కొన్ని స్వచ్ఛంద, వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి శిబిరాలే తప్ప.. అధికారులు చేసిన ఏర్పాట్లు లేవు. గత నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. వచ్చే ఐదు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉండబోతున్నా యని వాతావరణ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అందుకే.. ఇప్పటికైనా అధికారులు బయటకొచ్చే జనాలను రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా రహదారులకు ఇరువైపులా చలువ పందిళ, ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, వోఆర్ఎస్ ప్యాకెట్లను పుష్కలంగా విజయవాడ నగరంలోని కనీసం ఓ 20ప్రాంతాల్లోనైనా అందరికీ కనిపించేలా అందుబాటులో ఉంచడం చేయాలి. రహదారుల పక్కన అందుబాటులో లేకపోవడంతో వేడి నుంచి ఉపశమనం కోసం.. శీతలపానీయాలపై ఆధారపడుతూ.. మరింత అనారోగ్యాల పాలవుతున్నారు. ఉచిత మంచినీటి వేసవి శిబిరాలను సైతం పెద్దఎత్తున ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలి. ఎండలు.. వచ్చే ఐదు రోజుల్లో తీవ్రంగా ఉండడంతో పాటూ.. ఎలాగూ.. జూన్ రెండో వారం వరకూ ఉంటాయి. కనీసం.. అధికారులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉంది.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


# మన్మధుడు అన్ను మళ్లీ వస్తోంది



నాగార్జున పక్కన 'మన్మధుడు' సినిమాలో చేసిన అన్ను గుర్తున్నారు కదా, ఆమె చాలా సంవత్సరాల విరామం తరువాత ఇప్పుడు ఒక తెలుగు సినిమా ఒప్పుకున్నట్టుగా తెలిసింది. నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో సందీప్ కిషన్ కథానాయకుడిగా ప్రారంభం అయిన ఈ సినిమాలో రావు రమేష్ కి జోడీగా అన్ను నటిస్తున్నట్టుగా తెలిసింది. దర్శకుడు నక్కిన త్రినాధరావు, రచయిత బెజవాడ ప్రసన్న కుమార్, సందీప్ కిషన్ కథానాయకుడిగా ఎస్.కె.30 సినిమా కొన్ని రోజుల క్రితం అధికారికంగా ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలు వున్నారని తెలిసింది. ఇందులో సందీప్ కిషన్ పక్కన ఒక కథానాయిక కోసం చిత్ర నిర్వాహకులు ఒక కొత్తమ్మాయిని వెతుకుతున్నట్టుగా తెలిసింది. అయితే ఇంకో అమ్మాయి కోసం ముందుగా ఈ చిత్ర నిర్వాహకులు ప్రియమణిని అడిగినట్టుగా తెలిసింది. అయితే ఆమె చాలా బిజీగా ఉండటం వలన ఈ సినిమా కోసం తన తేదీలు కేటాయించలేకపోతున్నట్టుగా తెలిసింది. అయితే ఇప్పుడు చిత్ర నిర్వాహకులు 'మన్మధుడు' లో నాగార్జున పక్కన చేసిన అన్ను కి కథ చెప్పారని, ఆమెకి కథ బాగా నచ్చి ఈ సినిమా చెయ్యడానికి ఒప్పుకుందని ఒక వార్త నడుస్తోంది. అన్ను అప్పట్లో 'మన్మధుడు' తరువాత 'రాఘవేంద్ర' అనే సినిమాలో ప్రభాస్ పక్కన నటించింది. ఇది ప్రభాస్ కి రెండో సినిమా. ఆ తరువాత అన్ను ఇంకో రెండు సినిమాలు మాత్రమే చేసి పరిశ్రమని వీడి వెళ్లిపోయారు. తరువాత పెళ్లి చేసుకొని లండన్ లో నివాసం వుంటున్నట్టుగా తెలిసిందే. అయితే ఈమధ్యనే మళ్ళీ భారత దేశం వచ్చి నాగార్జునని, పరిశ్రమలో చాలామందిని కలిసింది అన్ను. కొంతమందికి ఇంటర్వ్యూ లు కూడా ఇచ్చింది. అలాగే ఆమె చేసినవి నాలుగు సినిమాలే అయినా, ఆమె ప్రేక్షకుల మదిలో ఉండిపోయింది. ఇప్పుడు చాలా విరామం తరువాత అన్ను ఈ తెలుగు సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. ఆమె రావు రమేష్ పక్కన నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. సందీప్ కిషన్ ఈ సినిమాలో కథానాయకుడు కాగా, రావు రమేష్ కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనపడతారని తెలుస్తోంది. అన్ను పాత్ర సినిమాలో హైలైట్ అని, ఆమె పాత్రకి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలుస్తోంది.

# బన్నీ కెరీర్‌ను మలుపుతిప్పిన ఆర్య

- **ఆర్యతో మొదలు..పుష్పతో 20 ఏళ్లు**
- **డైరెక్టర్ సుకుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ**




'ఆర్య' చిత్రం వచ్చి 20 సంవత్సరాలు. ఇది సినిమా రిలీజ్ డేట్ మాత్రమే కాదు. నా జీవితాన్ని మార్చిన క్షణమది. ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు అల్లు అర్జున్, సుకుమార్ దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం 'ఆర్య'. ఆ చిత్రం బన్నీ కెరీర్‌ను మలుపు తిప్పడమే కాదు.. ఎంతోమంది లైఫ్ ఇచ్చింది. లెక్కల మాస్టర్ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ వన్ సైడ్ లవ్‌స్టోరీ కాన్సెప్ట్‌కి యూత్ అందరూ ఫిదా అయ్యారు. ఈ చిత్రం విడుదలై మంగళవారానికి 20 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఆర్య చిత్రానికి సంబంధించిన విశేషాలు హల్‌చల్ చేస్తున్నాయి. హీరో అల్లు అర్జున కూడా 'ఆర్య' రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. స్వీట్ మెమొరీస్ అంటూ ఆ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం బన్నీ ట్వీట్ వైరల్ అవుతోంది. 'అల్లు అర్జున్ వల్లే 'ఆర్య' సాధ్యమైంది. ఆ ఒక్క సినిమా నా జీవితాన్ని, తన కెరీర్‌ను మార్చేసింది' అని సుకుమార్ పలు సందర్భాల్లో చెప్పిన సంగతి తెలిసిందే! వినోదరంగంలో సినిమాలు టాప్ ప్లేస్‌లో ఉంటాయని ప్రత్యేకించి చెప్పనసరం లేదు. ఇక ప్రేక్షకుల అభిరుచికి, ట్రెండ్‌కు అనుగుణంగా సినిమాలు తీయడం మాత్రం పెద్ద టాస్క్‌లాంటిదే అని చెప్పాలి. అలాంటి టాస్క్‌ను విజయవంతంగా పూర్తి చేస్తూ.. మూవీ లవర్స్ పల్స్ పట్టుకొని వారికి కావాల్సిన వినోదాన్ని అందించే టాలెంటెడ్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటారు సుకుమార్. ప్రేమకథల్లోని కొత్త యాంగిల్‌ను చూపిస్తూ అల్లు అర్జున్ తో తెరకెక్కించిన తొలి సినిమా ఆర్య అను మెహతా, శివబాలాజీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద టాక్ వసూళ్ల వర్షం కురిపించడమే కాదు. వన్‌సైడ్ లవ్వే రా ఎంతో బెటరూ.. అంటూ సుకుమార్ కొత్త కాన్సెప్ట్‌తో సిల్వర్ స్క్రీన్‌పై చూపించిన లవ్ స్టోరీకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. డైరెక్టర్ కమ్ రైటర్‌గా సుకుమార్ ప్రయాణానికి కూడా నేటితో 20 వసంతాలు అయింది. ఈ సందర్భంగా తమ అభిమాన దర్శకుడి సినిమాలను గుర్తు చేసుకుంటూ.. సుకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు.అల్లు అర్జున్‌తో డైరెక్టర్ కమ్ రైటర్‌గా జర్నీ షురూ చేసిన సుకుమార్.. మళ్లీ బన్నీతోనే పుష్ప ఫ్రాంచైజీ తెరకెక్కిస్తూ గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడం విశేషం. పుష్ప ది రైజ్ సినిమాతో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన లెక్కల మాస్టారు ప్రస్తుతం పుష్ప ది రూల్ తో దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే.



# హాలీవుడ్‌లో విషాదం

**నటుడు బెర్నార్డ్ హిల్ కన్నుమూత**

హాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. టైటానిక్', వింబుల్డన్ , 'ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్' వంటి చిత్రాల్లో అద్భుతమైన పాత్రలు పోషించిన హాలీవుడ్ నటుడు బెర్నార్డ్ హిల్ కన్నుమూశారు. గాయని బార్బరా డిక్సన్ సోమవారం ట్విట్టర్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. 'టైటానిక్'లో కెప్టెన్ ఎడ్వర్డ్ జే స్మిత్ పాత్రతో ఎనలేని గుర్తింపు పొందారు. నటనపై మమకారంతో థియేటర్ ఆర్ట్స్ నేర్చుకున్న బెర్నార్డ్ తర్వాత టీవీ షోలతో అలరించారు. తదుపరి హాలీవుడ్ సినిమాల్లో అవకాశం దక్కించుకున్నారు. 'వోల్ఫ్ హాల్' అనే సినిమాతో వెండితెరపై తన సత్తా చాటిన ఆయన అక్కడి నుంచి తిరిగి చూసుకోలేదు. హాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్స్ సాధించిన ఎన్నో చిత్రాల్లో ఆయన భాగమయ్యారు. 1975లో నటుడిగా కెరీర్ మొదలుపెట్టిన ఆయన 50కి పైగా చిత్రాలు, టీవీ రంగంలో 60కి పైగా షోలతో అలరించారు, యాక్టర్స్ గిల్డ్, బాఎ÷-టాలాంటి అవార్డులకు నామినేట్ అయ్యారు. బెర్నార్డ్ హిల్ మరణ వార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు, అభిమానులు, ఆయన నటనని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చివరిసారిగా గతేడాది 'ఫరెవర్ నౌ' అనే హాలీవుడ్ చిత్రంలో నటించారు.

# నిఖిల్ సరసన సంయుక్తా మీనన్

సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ హిట్స్‌ను ఖాతాలో వేసుకుంటు న్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ. ఈ యంగ్ యాక్టర్ తొలిసారి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు. ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా చాలా రోజుల తర్వాత షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర అప్‌డేట్ అందించింది నిఖిల్ అండ్ మేకర్స్ టీం. స్వయంభు టీం.. ఒక పురాతన కాలం బ్యాక్‌డ్రాప్‌లో సాగే యుద్ధ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరిస్తోంది. 12 రోజులపాటు జరుగనున్న ఈ షెడ్యూల్‌ను రూ.8 కోట్ల భారీ బ్జడెట్‌తో షూట్ చేస్తున్నారు. నిఖిల్ యాక్షన్, స్టంట్స్‌తో సాగే ఈ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతుందని మేకర్స్ ట్వీట్ చేశారు. తాజా అప్‌డేట్‌తో సినిమా స్టన్నింగ్‌గా గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని అర్థమవుతోంది. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ బ్జడెట్‌తో వస్తోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com